సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 03, జనవరి 2024 పేజీలు - 8

# డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడుకొండ్ల గ్రామ పంచాయతీలోని మాల్ వీటి నగర్ మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ పరిశీలించారు. స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అధికారులకు, వ్యాపారస్తుకు పలు సూచనలు చేశారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## ఆరు గ్యారంటీలు దేశానికే ఆదర్శం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి






బీబీనగర్, మేజర్‌న్యూస్ ః నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటి సారిగా వచ్చిన సందర్భంగా మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పేద వాడి గుమ్మం ముందుకు ఇందిరమ్మ రాజ్యం తీసుకరావడం లక్ష్యమన్నారు. గతంలో కాంగ్రెస్ హాయంలో దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి మొదటి సారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉచిత కరెంట్ మీత సంతకం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ ఎకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్‌దే నని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు గోస పడ్డవిషయం అందరికి తెలిసిందేనని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన విధంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆరు గ్యారంటీల మీద సంతకం చేసి రెండవ రోజు మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ 10లక్షల వరకు వైద్య ఖర్చులు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మిగత గ్యారంటీలు కూడా త్వరలోనే పూర్తి స్థాయిలో అమలు అవుతాయని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు చిత్త శుద్ధితో పరిష్కరిస్తామన్నారు. ప్రజల వద్దకే పాలన అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రజాపాలన ముందుకు తెచ్చారని అప్లై చేసుకోండి సంక్షేమ పథకాలు మీ ఇంటి దగ్గరకే వస్తాయని ఎమ్మెల్యే కుంభం అన్నారు. అదేవిధంగా భువనగిరి నియోజవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని రోడ్లుగాని, డ్రైనేజీలు, కాల్వలపై బ్రిడ్జీలు,బునాదిగారి కాల్వ వెడల్పు, కెమికల్ కంపెనీల వలన కాలుష్యం వంటి తదితర సమస్యలు కూడా త్వరలోనే సంబందిత అధికారులతో చర్చింది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రాకతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పోచంపల్లి చౌరస్తాలో మండల అధ్యక్షుడు సురంటి సత్తి రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డిలు ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్,మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి అక్బర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,ఉప సర్పంచ్ దస్తగిరి,ఎంపీటీసీలు గందు వసంతబస్వయ్య యాదవ్,టంటం భార్గావ్,వాణీవీరునాయక్, జిట్ట రజిత అమరేందర్ రెడ్డి,తహసీల్దార్ శ్రీధర్,ఎంపీడీఓ శ్రీవాణి,ఎంపీఓ స్వామి, వార్డు సభ్యులు పంజాల పెంటయ్య గౌడ్,బెండె ప్రవీన్, టంట రఘు,సామల వేణు,నరేష్,యూత్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, రాం కొండల్,శివ,కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన యాదాద్రి జిల్లా కలెక్టర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన 6 గ్యారంటీల పథకాల దరఖాస్తు కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండాగే హనుమంతు కోడింబా మంగళవారం సందర్శించి పరిశీలించారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రజా పాలన ద్వారా స్వీకరిస్తున్న 6గ్యారెంటీల పథకానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. అక్కడ ఉన్న దరఖాస్తుదారులను వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పట్టణ కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరడంతో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆధార్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగన్నాధ రావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ దండా హిమబిందు అరుణ్ కుమార్, బొడిగే అరుణ బాలకృష్ణ, నాయకులు మోగదాల రమేష్, గుర్రం పాండురంగం, గోశిక వినయ్, ఎండి వసీం, పోలోజు శ్రీనివాస్, ఎరుకల సాయికుమార్, చాంద్ పాషా, మహేందర్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, గుణమోని కృష్ణ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి కోరారు. మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్థానిక 8వ వార్డు అంగడి బజార్ లో ఏర్పాటు చేసిన కౌంటర్‌ను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. కౌంటర్ ఇంచార్జిల పనితీరును పర్యవేక్షించారు. దరఖాస్తు తీసుకున్నట్లు ప్రతి ఒక్కరికి రసీదు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారము, రాగిజావ ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు. మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న పౌష్టికాహారము గురించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, విద్యార్థులను ఎంఓఎంబిలో పూర్తి చేసిన పనులను, విద్యార్థుల ఫర్నీచర్ ను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో అమలు అవుతున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. స్థానిక భవిత కేంద్రంను సందర్శించారు.



సదర్శపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, శ్రవణ్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యయులు రాజిడి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కె.అరుణాదేవి, కె. సౌజన్య, బి.లలిత, ఆర్.జ్యోతి, ఎ.సత్తయ్య పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన డ్రీం హెూమ్స్ అండ్ ప్లాన్స్ డిజైన్ వాస్తు ప్లానర్ ముహమ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో ప్రింట్ చేపించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డిలా చేతుల మీదుగా ఆవిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



# సొంత గూటికి చేరిన యర్రబోతు శ్రీనివాస్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పడమటిసోమారం గ్రామ శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ యర్రబోతు శ్రీనివాస్ మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆయనతో పాటు మాజీ వార్డు సభ్యులు గండు అంజయ్య యాదవ్, దేశం శ్రీనివాస్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణ రెడ్డి, రామ్ కొండల్, తంతరపల్లి ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః టిఎస్ యుటిఎఫ్ 2024 వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను నేరేడుచర్ల హైస్కూల్‌లో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న తిరుమలగిరిలో జరిగే జిల్లాస్థాయి విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విఓటిటి కమిటీ మెంబర్ బి సైదులు నాయక్, యం. మాధవి, సీనియర్ నాయకులు, నర్సింహారావు, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షుడు వై.కృష్ణయ్య, మండల శాఖ ఉపాధ్యాక్షురాలు, వెంకట నరసయ్య, వెంకటేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను అడ్డుకున్న రైతులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మండలంలోని పాటిమట్ల ఎక్స్‌రోడ్డు వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనులను మంగళవారం స్థానిక రైతులు అడ్డుకున్నారు. రైతులు పొలాల్లోకి వెళ్లకుండా పెద్ద పెద్ద గోతులు తవ్వి మట్టిని తీయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రైతులు తమ పొలాల్లోకి వెళ్ళే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బంగారు ప్రభాకర్, కురుమేటి విక్రమ్, గిరగాని శ్రీను, గుండ రాములు పాల్గొన్నారు.



# తపస్సు క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లగొండ జిల్లా అర్బన్‌న్యూస్ ః తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తపస్సు దైనందిని క్యాలెండర్లను స్థానిక డిఈఓ కార్యాలయంలో డిఈఓ బిక్షపతి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఓ మాట్లాడుతూ తపస్ క్యాలెండర్ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నాయని కొనియాడారు. దైనందిని ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాపిరెడ్డి, కంచనపల్లి విజయ్‌కుమార్, మల్లిఖార్జున, శ్రీనివాస్, ఎంశ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, డి.వెంకట్ రెడ్డి, ఏ.వెంకట్‌రెడ్డి, బాలు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నందికొండ కౌన్సిలర్లు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ విజయవిహార్ అతిథి గృహంలో శేఖర్ దంతవైద్యశాల క్యాలెండర్ ను నందికొండ కౌన్సిలర్లు రమావత్ మంగ్తనాయక్, రమేష్‌జి, ఏబివిఎస్ ఎస్ పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆద్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్ మంగ్త నాయక్ మాట్లాడుతూ హాలియా, మిర్యాలగూడ పట్టణంలో శేఖర్ దంతవైద్యశాల అందుబాటులో ఉందని డాక్టర్ శేఖర్ ప్రతిరోజు అందుబాటులో ఉంటూ ప్రతి పేద వారికి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున దంత సమస్యలు ఉన్న ప్రతి పేద ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, పి. హరికృష్ణ, నాయకులు చంద్రయ్య, వీరయ్య,జానకిరెడ్డి, సునంద రెడ్డి, శివ, ముత్తయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల సంఘం ఎన్నిక

## అధ్యక్షుడుగా నక్క బాలు, ప్రధాన కార్యదర్శిగా షేక్ మీరా

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్ దస్తావేజు లేఖరుల, స్టాంపు వెండర్ల సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. అధ్యక్షునిగా నక్క బాలు, ఉపాధ్యాక్షులుగా పోతుల దయాసాగర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మీరా, కోశాధికారిగా కాల్వ వీరేష్, సహాయ కార్యదర్శిగా షేక్ షాకీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దస్తావేజు లేఖరుల, స్టాంపు వెండర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తామని, దస్తావేజు లేఖరుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో ఇదే వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న దస్తావేజు లేఖరుల సమస్యలపై ప్రజా ప్రభుత్వం స్పందించాలన్నారు. సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు. దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల సంఘం ఎన్నికపై పలువురు అభినందించారు.



# ప్రజా సేవే లక్ష్యంగా పగడాల సైదులు యాదవ్



తిరుమలగిరి(సాగర్), మేజర్‌న్యూస్ ః బాలుర మోడల్ స్కూల్ నిడమనూరులోఓ చీకట్లో పిల్లలు అవస్థలు పడుతున్న నా మండల పిల్లల తీరును చూసి చలించి పోయిన ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలే నా ఊపిరిగా భావించిన పగడాల సైదులు ఈ రోజు 500 ఆటో మెటిక్ చార్జింగ్ ఎల్ఇడి బల్బులు 12 ఆ పాఠశాలకు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. శ్రీరాములు, ఎటిపి బి. జ్యోతి, ఆర్. నాగరాజు. బి. లక్ష్మణ్, కె. నరేందర్ రెడ్డి, బి. కోటేష్, పి. వరలక్ష్మి, డి.భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు







కోదాడ, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకుడు శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంచిపెట్టారు. రాబోయే రోజుల్లో రఘువీర్‌రెడ్డి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్న రాజా, జవహర్ రెడ్డి, సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ఖాజాభాయ్ 34వ వర్థంతి

కోదాడ, మేజర్‌న్యూస్ : ఖాజాభాయ్ 34వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మహబూబ్ జాని, వెంకటేశ్వర్లు, బషీర్, ముస్తఫా, బాగ్దాద్, షఫీ, కొండలు, మాతంగి బసవయ్య, ఫిరోజ్, రఫీ పాల్గొన్నారు.



# గుండెపోటుతో డిపిఎమ్ఓ సృజయనాద్ మృతి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన డిపిఎంఓ ఎడ్ల సృజయ నాథ్(57) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో మొదటిరోజున రాత్రి పది గంటల సమయంలో గుండె నొప్పి రావడంతో సాగర్ లోని ప్రభుత్వ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించగా అప్పటికే సృజన నాథ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఆయన మృతి పట్ల హిల్ కాలనీలోని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగారు. ఎప్పుడూ అందరితో నవ్వుతూ పలకరించే వ్యక్తి హఠాత్తుగా మరణించడంతో పరిచయస్తులంతా విషాదంలో మునిగిపోయారు. హిల్ కాలనీకి చెందిన సృజయనాథ్ నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగిగా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గా, దేవరకొండలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయములో విధులు నిర్వహిస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం నాడు నిర్వహించిన సృజయ నాథ్ అతిమయాత్రలో బంధుమిత్రులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తా

### : నక్క రమేష్ :

### – ఐఎన్‌టియుసి చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులుగా నక్క రమేష్ నియామకం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వారి న్యాయమైన వేతన పెంపు కోసం నిరంతరం పనిచేస్తానని ఐఎన్టియుసి చౌటుప్పల్ డివిజన్ కమిటీ నూతన ఉపాధ్యక్షులు నక్క రమేష్ పేర్కొన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం రాజీవ్ స్మారక భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ డివిజన్ కమిటీ సమావేశంలో చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులుగా నక్క రమేష్‌ను ఎన్నుకున్నారు. ఇట్టి నియామక పత్రాన్ని డివిజన్ అధ్యక్షులు వెంకటేశంగౌడ్ నక్క రమేష్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఐఎన్టీయూసీ అత్యధిక కార్మికుల సభ్యత్వాలు కలిగి ఉందన్నారు. ఐఎన్‌టియుసి కార్మిక సంఘం కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యక్షులుగా నియమితులైన నక్క రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్‌కు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం కార్మికుల హక్కుల కోసం, వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు.

# మంత్రి పొన్నంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెద్దగోని రమేష్ గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్, మంగళవారం హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు.

# రూ.2 లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వీటి కాలనీలోని తమ క్యాంపు కార్యాలయంలో మాడుగులపల్లి మండలం కొత్త గూడెం గ్రామానికి చెందిన సింగం జానమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి భర్త సింగం సైదులుకు రెండు లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్‌ను అంద చేశారు. పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్‌తో పాటు స్థానిక సర్పంచ్, సింగం శివ, గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్ రెడ్డి వెంట ఉన్నారు.

# వసతి గృహాల్లో నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌ని కలిసి జిల్లాలో ఉన్నటువంటి వసతి గృహాల్లో నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని నైట్ వాచ్‌మెన్ల కొరత ఉన్నందువలన హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులు రాత్రి వేళలో బయట తిరగడం వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుంది. కావున బహుజన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంక్షేమ హాస్టల్లోనే చదువుతారు. కావున ఎస్సీ వసతి గృహాల నందు నైట్ వాచ్‌మెన్ ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులకు విద్యార్థినులకు రక్షణ చేకూర్చినట్లయితే ఉందని డిడికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివమణి శ్రీధర్ పాల్గొన్నారు.

### చింతగూడెంలో

# ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీలకు శ్రీకారం



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారెంటీలకు చింతగూడెం లో శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అందేలా కృషి చేయాలనీ ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి. ఎంపీ ఓ వెంకటేశ్వర్లు. సాగర్ నియోజకవర్గం నోడల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ప్రజా పాలన స్పెషల్ అధికారి సత్యనారాయణ రాజు, అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి, ఏ.పి.ఎం మండల అధికారి కలమ్మ. సిసి మద్దెల సైదులు. కార్యదర్శి సంతోష్ రెడ్డి సర్పంచ్ లింగమ్మ. ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. అంగన్వాడి టీచర్ యమునా, రేణుక, సింగం రామయ్య .సర్పంచ్ ముఖ్య సలహాదారుడు కూరాకుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చింతల బ్రదర్స్ హైదరాబాదులోని స్వగృహంలో కుందూరు రఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మజ్జిగపు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

### అర్హులైన ప్రతి ఒక్కరూ

# ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

### అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆరు గ్యారంటీల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి ఆని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు.మంగళవారం మండలంలోని గుండ్లోరి గూడెం, జనస్తాన్ పల్లి గ్రామపంచాయతీలలో అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు కార్యక్రమం ను ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అరు గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్, ఎంపీఓ సుమలత, ఎంపీటీసీ-2 నిర్మల శరత్ బాబు, పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ , ఏపియం శ్రీదేవి, అర్ ఐ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి,గుండ్లోరి గూడెం,జమస్తాన్ పెల్లి గ్రామ సర్పంచ్ లు పల్లెబోయిన యాదయ్య, పంతంగి పద్మ స్వామీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సునీత,సరిత లు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్ న్యూస్ : కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మావతి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో కౌన్సిలర్లు మదార్, సామినేని ప్రమీల, కైలా స్వామి, కందుల కోటేశ్వరరావు, షమ్మి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, నెమ్మాది వీరబాబు, గుండపనేని నాగేశ్వరరావు, సామినేని రమేష్, కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా సంతోషిమాత 11వ వార్షికోత్సవ వేడుకలు








చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న సంతోష్ మాత దేవాలయం 11వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయము పాలతో అభిషేకం, తరువాత హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరే లక్ష్మణ్ దంపతులు, స్వామీజీలు, పురోహితులు, అమ్మవారి భక్తులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు. 11వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ,సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మిర్చి పంటను పరిశీలించిన ఇంచార్జ్ కలెక్టర్

## ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



కొండమల్లెపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్గొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ కొండమల్లేపల్లి మండలం దేవరోని తండా, చిన్న అడిశర్లపల్లి గ్రామాలలో, దేవరకొండ మున్సిపాలిటీలో సైతం పాల్గొని ప్రజాపాలన కార్యక్రమాలలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు దారులకు దరఖాస్తు నింపడంలో అధికారులు, సిబ్బంది అవగాహన కలిగించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను విధిగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రస్తుతానికి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ గృహాలు, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ప్రజలు ఆయా పథకాలకు అర్హులైన వారు ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోనితండాలో మిర్చి పంట పరిశీలించి రైతులతో చర్చించారు. మిర్చి పంటను మరింత సాగుకు ప్రోత్సహించాలని స్థానిక రైతులను కోరారు. పత్తి పంట వేసి ఆర్థిక ఇబ్బందులతో నష్టపోతున్న అందున పత్తి సాగు స్థానంలో మిర్చి పంట సాగు చేసినట్లయితే లాభాల ఏకంగా ఉంటుందని సూచించారు. మిర్చి పడ్డను పౌడర్‌గా మార్చుడానికి ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పౌడర్ మిషన్ రైతుతో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ శ్రీరాములు కొండమల్లేపల్లి మండల ప్రత్యేక అధికారి, చేనేత జౌళి శాఖ ఏ.డి. ద్వారక్, తహశిల్దార్ దివ్య రెడ్డి, ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇస్లావత్ రాకేష్, చిన్న అడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన యాదాద్రి మున్సిపల్ ఎనిమిదో వార్డు కౌన్సిలర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆలేరు నియోజకవర్గం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి యాదాద్రి మున్సిపల్ అభివృద్ధి సమస్యలపై చర్చించడం జరిగింది.



# రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



హాలియా, మేజర్‌న్యూస్ : టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి. హైదరాబాదులోని వారి స్వగృహంలో కుందూరురఘువీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గైక్వాడ్ దేవేందర్, అస్లాం యువ నాయకులు.తదితరులు పాల్గొనడం జరిగింది.

# పార్టీలకు అతీతంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం నాడు రాజపేట మండలం చల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల వద్ద నుండి ప్రజాపాలన దరఖాస్తులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, గత నెల 28 నుండి ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఈనెల 6 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మీరు ఏ పథకానికి అర్హులవుతారో పరిశీలించి ఆ పథకాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాగే వైద్య ఖర్చులకు 5 లక్షలు సరిపోవని ఆరోగ్యశ్రీ క్రింద పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి పథకాలను అందించే బాధ్యత నాదని, వంద రోజులలో గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని, అట్టడుగు వర్గాల వారిని అభివృద్ధిలోనికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి చెందేలా చూస్తామని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి, జడ్పిటిసి చామకూర గోపాల్,సర్పంచ్ వంచ వీరారెడ్డి,ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్,అధికారులు జడ్పి సీఈఓ కృష్ణ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతీ,ఎమ్మార్వో దామోదర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమం



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః జనవరి 3 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం పురపాలక సంఘం, 09 వార్డు,10 వార్డుల నందు హుజూర్ నగర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు నాగయ్య, సాయిరాం, లలిత, సుగుణ, మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వార్డు అధికారులు, ఆర్.పిలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి ః** గరిడేపల్లి మండలం కీతవారిగూడె, గరిడేపల్లిలో జరుగుతున్న



ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల తీరుపై ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి జరుగుతున్న పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, ఎంపీడీవో వనజ, తహసిల్దార్ బండ కవిత, ఎంపీఓ మౌలానా, ఎస్సై వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండె శ్రీనివాస్, త్రిపురం అంజన్ రెడ్డి, ఎంపీటీసీ ఎస్.కె. చాందిమియా తదదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ ః** మంగళవారం దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని



గాగిళ్ళపురం గ్రామపంచాయితీలలో అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు దేవరకొండ శాసనసభ్యులు గౌరవ శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైనన ఎంపీపీ నున్సావత్ పార్వతి చందు నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందంపేట జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం, గాగిళ్ళపురం ఎంపీటీసీ రజిత రామకృష్ణ రెడ్డి, సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**చివ్వెంల ః** నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రంగారావు, సర్పంచ్ కంచర్ల నిర్మల గోవింద రెడ్డి అన్నారు. మంగళవారం ఐలాపురం, గాయం వారి గూడెం, తిరుమలగిరి గుంజలుర్, నాలుగవ రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంను తిరుమలగిరి గ్రామంలో ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఐదు పథకాలకు ఒకే దరఖాస్తు రూపొందించడం జరిగిందని ప్రజలు అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆశా కుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్, ఎంపీవో గోపి, కరెంటు ఏ ఈ, సర్పంచులు కలకోట్ల సైదులు, సుంకర లక్ష్మమ్మ హనుమంతరావు, బోడపట్ల సునీత శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు కోటిరెడ్డి, బక్కయ్య ఏ ఈ ఓ పవన్, వివిధ శాఖల అధికారులు ఫీల్డ్ అసిసెంట్లు, తదితరులు పాల్గొన్నారు.





**గుండాల ః** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్ కోరారు. మంగళవారం గ్రామ సభలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ ఆరు గ్యారెంటీ పథకాల కోసం అధికారుల అందించిన ఒకే ఒక్క దరఖాస్తు ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు పొందాలన్నారు. అనంతరం రవి గౌడ్ స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల ః** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి



ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వెళ్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం, ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని తిరుమలగిరి, గుంజలూర్, ఐలాపురం, గాయంవారి గూడెం గ్రామాలలో ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం 6 గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని అన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లులేని నిరుపేదలకు ఐదు లక్షలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభించారని అన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ అనంతరం వాటిని పరిశీలించి అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలనుగా చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి, డిఈ శ్రీనివాస్, సంర్పంచులు బోడపట్ల సునీత శ్రీను, కంచర్ల నిర్మల గోవిందారెడ్డి, సైదులు, సుంకరి లక్ష్మమ్మ, హన్మంతరావు, ఎంపీటీసీ బుచ్చమ్మ, మండల వ్యవసాయ అధికారి ఆశకుమారి, వెటర్నరీ డాక్టర్ సంతోష్, ఎంపీఓ గోపి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, ఎఈ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** ప్రజాపాలనలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కూచిపూడి



ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు కోరారు. కూచిపూడి, కూచిపూడితండ గ్రామాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ దయానందమణి, ఏడీ వాసు, ఎంపీడీఓ విజయశ్రీ, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపీపీ రాణి బ్రహ్మయ్య, ఆర్ఐ నగేష్, సర్పంచ్‌లు సురేష్, సైదా, కార్యదర్శులు నాగలక్ష్మి, ప్రభాకర్, ఏఈ రవి, సతీష్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తము ఆరు గ్యారెంటీల పథకమునకు సంబంధించిన అర్హులు ప్రతి ఒక్కరు కచ్చితంగా దరఖాస్తు చేసుకోని లబ్ధి పొందాలని ఎల్లం బావి గ్రామ సర్పంచ్ గుర్రం కొండయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎల్లంబావి గ్రామంలో గ్రామ సర్పంచ్ గుర్రం కొండయ్య అధ్యక్షతన, ఎమ్మార్వో హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రజా పాలన




కార్యక్రమను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో హరికృష్ణ మాట్లాడుతూ అభయహస్తం పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈనెల 6 వరకు తమ దరఖాస్తు ఫారాలను గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సమావేశాలలో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కార్యక్రమాలను అమలు చేసేందుకు



కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు .ప్రజా పాలన కార్యక్రమం మంగళవారం నుంచి తిరిగి ప్రారంభమైంది డిసెంబర్ 31, జనవరి 1 రోజులపాటు ప్రజాపాలన కార్యక్రమానికి బ్రేక్ పడింది. తిరిగి మంగళవారం నుంచి యాదవిధిగా ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను గ్రామ సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ భద్రయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంఓ నాగరాజు తదితరులు పాల్గొని దరఖాస్తులను ప్రజల నుండి మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ అభయహస్తం పథకానికి అర్హులైన లబ్ధిదారులు సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అందజేసి లబ్ధి పొందాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం ప్రభుత్వం నిర్ణయించిన విధంగా జనవరి 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వాన్ని సామాన్యుల దగ్గరికి తీసుకెళ్లేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండు, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 11 వ వార్డులోని కచ్చీరు వద్ద



మంగళవారం వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో 400కు పైగా దరఖాస్తులను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు మాట్లాడుతూ అభయ హస్తము 6 గ్యారంటీల పథకమునకు అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగన్నాధ రావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, అధికారులు వెంకటేశ్వర్లు ,రఘుపతి, లింగయ్య, శోభారాణి, ధనమ్మ, కవిత ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం కై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ప్రజా సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. జనవరి 6 వరకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపినారు. అందువలన గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న సింగల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్న, ప్రత్యేక అధికారి ప్రమీల గ్రామపంచాయతీ సెక్రటరీ నజీర్, వార్డు సభ్యులు కోతి యాకయ్య, అరుంధతి, యువజన సంఘం సభ్యులు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### నడిగూడేంలో

## రోడ్ల సమస్య పరిష్కరించాలి

### ప్రజా పాలన గ్రామ సభలో ప్రత్యేక అధికారికి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేంలో రోడ్ల సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పాలనలో ప్రత్యేక అధికారికి వినపత్రం అందజేసి మాట్లాడారు. మండల కేంద్రంలో మసీదు వద్ద నుండి బ్రహ్మం గారి గుడి వరకు రోడ్డు ఇరుకుగా ఉందని వాహనాలు వెళ్లే విధంగా లేదని బైపాస్ రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లతీఫ్ బాబు, మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, శాఖ కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని రావిపహడ్‌తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భానోతు అనిల్ రాష్ట్రం తరపున ఫుట్ బాల్,షాట్ పుట్ క్రీడల్లో పాల్గొనడానికి కావల్సిన ఆర్థిక ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి 20వేలు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ 15వేల రూపాయల ఆర్థిన సహాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్ నాయక్ పట్టుదలతో జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన అనిల్‌కు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడల్లో పాల్గొని ఉన్నత శిఖరాలు అదిరోహించి భువనగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. తనను ప్రోత్సహించి ఆర్థిక సహయం చేసిన ఎమ్మెల్యేను,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌కు అనిల్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,రాజేందర్ నాయక్,బద్దం వాసుదేవ రెడ్డి, నిఖిల్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ ఆఫీస్‌లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

కోదాడ, మేజర్ న్యూస్ : క్యాంప్ ఆఫీస్‌లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మావతిని పందిరి నాగిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎం ఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు, నాయకులు పాల్గొన్నారు.



### చొల్లేడు గ్రామ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి జన్మదినం కానుకగా

## వృద్దులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చొల్లేడు గ్రామ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ కేక్ కట్ చేసి గోదల శంకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసినారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ చొల్లేడు గ్రామ వృద్దులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సేవాభావం అలవర్చుకొని పేదలకు సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. చలికాలం దృష్టిలో పెట్టుకొని తమకు దుప్పట్లు పంపిణీ చేసిన గోదల శంకర్ రెడ్డికి వృద్దులు ధన్యవాదాలు తెలియజేసి మాట్లాడుతూ గోదల శంకర్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి , మండల పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ ఎండీ రఫిక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు జంగిలి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి,వనం బిక్షం,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుముల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు శంకరయ్య, వంగూరి కుమార, కదిరే లింగస్వామి, వనం రాంబాబు, కేశబోయిన మల్లేష్, వనం వెంకన్న, బొమ్మకంటి లింగస్వామి, నారగొని నాగరాజు, నారగొని సైదులు, వాలే మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను విజయవంతం చేయాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలం దుబ్బాక గ్రామంలో ప్రజా పాలనలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు, ప్రజలు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని 6 గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అరులైన ప్రతి ఒక్కరికీ గ్యారంటీ లను అందిస్తుందని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈకార్యక్రమంలో, జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి,వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, గ్రామ సర్పంచ్ నీలజయ లక్ష్మి దయాకర్, ఎంపిటిసి సభ్యురాలు, మాదూరి జ్యోతి రామచంద్రరావు, గుత్తా నర్సింహ్మారెడ్డి,ఎండి రెహన్, బడుగు రమేష్, ఉప సర్పంచ్ గుండాల బిక్షం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.... లక్ష్మాపురంలో... మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, గ్రామ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, ఎంపిటిసి సభ్యురాలు మాదూరు జ్యోతి రామచంద్రరావు, మండల వ్యవసాయ అధికారి,ప్రద్మజా, ఆర్ డబ్యస్, ఏఈ, ప్రశాంత్ రెడ్డి, బత్తుల కృష్ణయ్య గౌడ్, ప్రజలు పాల్గొన్నారు.



## అభయహస్తం పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్ లలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అనంతరము మాట్లాడుతూ అభయస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వో రాగ్య నాయక్, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి,గోధుమ గడ్డ పద్మ, సిలివేరు మౌనిక,కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య,నాయకులు పోకల దేవదాసు,ఏనుగు అంజిరెడ్డి,జడల చిన్న మల్లయ్య, సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్,రేముడాల మధు, బొబ్బలి రాంరెడ్డి,ఏళ్ల మల్లేష్, ముప్ప ముత్తిరెడ్డి, దామనూరు సైదులు, కొసనము అశోక్, బెల్లి యాదయ్య, కొసనపు మహేష్, చోల్లేటి శ్రీకాంత్, కంభంపాటి సైదులు, రేముడాల శ్రీశైలం ప్రభుత్వ అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళారులు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 34,03,376.

## బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే...

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్‌: తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కట్కూరి రాజు గౌడ్ గృహంలో పెండె శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామికి 18రకాల అభిషేకాలు నిర్వహించి అనతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో ప్రాంతమంతా మారు మోగింది. స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దొంకెన రాజు గౌడ్, గురుస్వాములు తిప్పారం నాగేష్, తిప్పారం బ్రహ్మం, బో రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, బోయిని కుమార్, జూపల్లి గణేష్, కూరెళ్ళ సందీప్ చారి, అన్నోజు సిద్దయ్య చారి, శ్రీనివాస్, వినోద్ కుమార్, మడిగ వెంకటస్వామి, కిరణ్, కార్తీక్, వంగాల ఉదయ్ గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** భుధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ అయ్యప్ప





స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం, అన్నదాత పాక అశోక్ - కావ్య దంపతులు, స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎన్నం శివకుమార్, బొడిగే బాబు స్వామి, రేపాక జగన్ స్వామి, తండ వెంకటేశం స్వామి, కీర్తి సంజీవ స్వామి, వెంకటేష్ స్వామి, శెట్టి శ్రీనివాస్ స్వామి, చేరాల లింగస్వామి, అరవింద్ స్వామి, భాస్కర్ స్వామి, రాజు స్వామి, సందీప్ స్వామి, మనీ, మనీష్ స్వామి, సైదులు, పట్నం శేఖర్ స్వామి ,మచ్చ శేఖర్ యాదవ్. అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరోజు జైలు శిక్ష

## రెండు వేలు జరిమానా

మునుగోడు, మేజర్‌న్యూస్ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరోజు జైలు శిక్ష, రెండువేల జరిమానా జిల్లా కోర్టు జడ్జి విధించినట్లు స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు మంగళారం ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే చండూరు మండలం తాస్కాని గూడెం గ్రామానికి చెందిన మద్ది శివాజీ తండ్రి ముత్తయ్య వయస్సు 27. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా జిల్లా కోర్టుకు పంపమని తెలిపారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

## - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## నేను నాయకున్ని కాదు సేవకున్ని







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు.ఈ సందర్భంగా రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.స్వామి వివేకానంద చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహనికి పూలమాల వేసారు.అనంతరం నూతనంగా నిర్మించిన ఎన్.కె కన్వెన్షన్ హల్ ని ప్రారంభించారు.ఆ తర్వాత సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి గారు హారయ్యారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.రాజపేట కోట మీద కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి అండగా ఉంటారని తెలిపారు,ప్రభుత్వం నుండి గ్రామాలకు నిధులు తీసుకొని వచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య అన్నారు.ప్రతి గ్రామానికి ప్రతి గడపకు ఆరు గ్యారెంటీలను చేర్చే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.నా గెలుపుకోసం కృషి చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎన్..కె.కన్వెన్షన్ హాల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్రపదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో ''రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్రపదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తర్రపదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ''మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ''చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని'' హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె ''మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు'' అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

# 9వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే పద్మావతి







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 9వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి పరిశీలించారు. దరఖాస్తులు నింపడం, స్వీకరించడంలో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా అధికారులు సహకరించాలని కోరారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. కౌన్సిలర్లు మదార్, సామినేని ప్రమీల, కైలా స్వామి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, నెమ్మాది వీరబాబు, గుండపనేని నాగేశ్వరరావు, సామినేని రమేష్, కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షులు



రామన్నపేట, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నా రు. సేవ్ డెమోక్రసీ సేవ్ కాన్స్టిట్యూషన్ అనే నినాదంతో ఉన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు క్యాలెండర్‌ను రామన్నపేటలో సీనియర్ న్యాయవాదులు, పి.అశోక్ కుమార్, ఉయ్యాల హనుమంతులు అవిష్కరించారు. అనంతరం న్యాయ వాదులకు, ఉద్యోగులందులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో చిక్కుకున్నాయని వాటిని కావాల్సిన బాధ్యత మేధావులు డాక్టర్లు, న్యాయవాదులు, ప్రజల అందరి పైన ఉన్నదని, రాజ్యాంగం నిర్దేశించిన పీఠికను ఆదేశి సూత్రాలు అందరూ పాటించాలని, మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్య క్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, దినేష్, రమేష్, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన దాదావలి



కోదాడ, మేజర్‌న్యూస్ : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ దాదావలి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర సేవ పథకానికి ఎంపికైన ఆంగోతు యాదగిరి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్ర సేవా పథకానికి హెడ్ కానిస్టేబుల్ ఏ.యాదగిరి ఎంపికయ్యారు హైదరా బాదులో జనవరి 26న జరగనున్న గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులు ఈ పథకాన్ని బహూకరించనున్నట్టు ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. 2022 నుంచి ఆయన పెన్ పహాడ్ పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రాలు, దేశం సుభిక్షం

## ఎమ్మెల్యే వేముల

చిట్యాల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజలకు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి, తాళ్ల వెల్లంల గ్రామాలలో "ప్రజా పాలన"లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ  ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు పథకాలను అమలు చేసిందన్నారు. గ్రామాలు అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రాలు దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువల నిర్మాణాలపై మంత్రులతో సమీక్ష సమావేశం జరిగిందని త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామన్నారు. వట్టిమర్తి నుండి వనిపాకల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.అభయ హస్తం పథకాలకు అర్హులైన లబ్ధిదారుడు ధరకాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, అభయహస్తం నోడల్ అధికారి కాజా నజీమ్ అలీ, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీఐ టి.మహేష్, ఎస్ఐ ఇరుగు రవికుమార్, ఎంపీడీవో లాజర్, వ్యవసాయ అధికారి గిరిబాబు, సర్పంచ్‌లు బుర్రి రవీందర్ రెడ్డి, సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్,నర్ర మోహన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య,బట్టు ఐలేష్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.




# ఘనంగా లక్ష్మి గణపతి సరస్వతి గుడి వార్షికోత్సవాలు

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండలి

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో శ్రీ లక్ష్మీ, గణపతి, సరస్వతి ఆలయం మొదటి వార్షికోత్సవా కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు హెూమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆలయంలో వెళ్ళినట్లయితే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటుందని, మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపాల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఎం.ఏ.సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొద్దుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధం సురేష్, కాసర్ల వేంకటేశ్వర్లు, జగన్‌నాయక్, కోట్ల జగదీష్, బక్కులయ్య, కందుల వెంకట్ రెడ్డి, బూడిద మల్లేష్, వరికుప్పల శ్రీను, కలమ్మా, కొర్ర రాంసింగ్, బాల్సింగ్, లాలు నాయక్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బుద్ధుడు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డినీ నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి చిట్యాల మండల నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పల్లపు బుద్ధుడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పొలగొని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు జన్నపాల శ్రీను, రుపాని బిక్షమయ్య, రుపనీ యాదయ్య, యువజన నాయకులు పాకాల దినేష్, చిట్యాల పట్టణ సీనియర్ నాయకులు గుత్తా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశంను కలిసిన బేడ బుడగ జంగాలు

చిట్యాల, మేజర్‌న్యూస్ : నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మంగళవారం నాడు ఎమ్మెల్యే నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బేడ బుడగ జంగాలు కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కృష్ణ, కళ్లెం నరసింహ, సల్ల రాజు, పర్వతం బుచ్చయ్య, సల్ల లక్ష్మణ్, పర్వతం జీడయ్య, కళ్లెం మెస్సయ్య, కళ్లెం అంజయ్య, కళ్లెం సైదులు, కళ్లెం వెంకటేష్, శిరషాల నరసింహ, రామచంద్రు కళ్లెం చంటి, వీరయ్య పాల్గొన్నారు.

